క్లుప్తంగా

రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలు

ఖానాపురం : రైతులకు వేరుశనగ విత్తనాలు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 145రోజుల పంట కాలం కలిగిన కదిరి లేపాక్షి 1812రకం విత్తనాలు ఉచితంగా ఇస్తున్నామన్నారు. జూన్ 8వ తేదీన మండల కేంద్రంలోని రైతువేదికలో సంప్రదించాలన్నారు. 40 బస్తాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. కచ్చితంగా పంట సాగు చేయాలనుకునే రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. పంట సాగు చేసిన తర్వాత జియో టాగింగ్ చేసి ప్రతీ 15రోజులకోసారి వ్యవసాయ శాఖ పరిశీలించాల్సి ఉంటుందని తెలిపారు.

మైనార్టీ పాఠశాల, కళాశాలలో అడ్మిషన్లు

వర్ధన్నపేట : తెలంగాణ మైనార్టీ పాఠశాలలో ఐదో తరగతిలో కొన్ని సీట్లు, కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి సీఈసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ సుంకన్న బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత బోధన, భోజనం, తదితర సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 79950 57982, 98666 57807, 89195 42338 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

'విద్యుత్ సమస్య తీర్చండి'

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్‌లో విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు సుంకరి శివ కోరారు. ఈ మేరకు బుధవారం ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జాన్‌పాకలో విద్యుత్ సరఫరాలో అంతరాయం వస్తే మరమ్మతులు చేపట్టడానికి జాప్యం జరుగుతోందని, దీన్ని పూర్తిగా గొర్రెకుంట సబ్‌స్టేషన్ పరిధికి మార్చాలన్నారు. జాన్‌పాకలో రోడ్డు విస్తరణలో మధ్యలోకి వచ్చిన స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన ఏర్పాటు చేయాలని, ధర్మారం రైల్వే గేటు అవతలి వారికి సిటీ లైన్‌లో కలిపి 24గంటల కరెంటు ఇవ్వాలని కోరారు.

'గృహలక్ష్మి' దరఖాస్తు మాత్రమే అందించాలి

రాయపర్తి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేవారు ప్రస్తుతం కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ అవసరంలేదని ప్రాథమిక దరఖాస్తు మాత్రమే అందించాలని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గృహలక్ష్మి పథకం కోసం ఈనెల 26వరకు గడువు ఉందని సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం రూ.3లక్షలు సాయం అందిస్తుందన్నారు. ప్రస్తుతం ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, పాస్‌ఫొటోలతో కూడిన దరఖాస్తును తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, స్థానిక గ్రామపంచాయతీల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. లబ్ధిదారుల ఎంపిక తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం కులం, ఆదాయం, నివాసం తదితర సర్టిఫికెట్‌లు అవసరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గాలి బీభత్సం



ఐనవోలు : మండలంలో బుధవారం సాయంత్రం ఈదురుగాలులు, స్వల్పంగా వర్షం కురిసింది. ఒక్కసారిగా గాలి దుమారం చెలరేగడంతో రోడ్డుకు ఇరువైపుల చెట్లు విరిగి పడ్డాయి. కక్కిరాలపల్లి గ్రామంలో పలువురి ఇంటి పై రేకులు ఎగిరిపోయాయి. గాలి బీభత్సం సృష్టించడంతో ఇళ్ల మధ్యలో ఉన్న పలు చెట్లు, రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లు నెలకొరిగాయి, కాగా సర్పంచ్ రమేష్ రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను డోజర్ సాయంతో తొలగించారు. విద్యుత్ లైన్‌లు దెబ్బతినగా సుమారు ఆరు గంటల పాటు విద్యుత్ అంతరాయం జరిగింది.

పరకాల జిల్లా సాధన పోరాటానికి మద్దతు

పరకాల : పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా సాధన కమిటీ చేపట్టిన పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సెల్‌పాయింట్ దుకాణాల అసోసియేషన్ నాయకులు తెలిపారు. బుధవారం పరకాల పట్టణంలోని అమరధామంలో సాధన కమిటీకి తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దుబాసి వెంకటస్వామి, కౌన్సిలర్స్ ఆర్‌పీ జయంత్‌లాల్, కొలనుపాక భద్రయ్య, గంద్ర శ్రీనివాస్‌రెడ్డి, పల్నాటి సతీష్, బీజేపీ నాయకులు దేవునూరి మేఘనాథ్, కె.విజయ్, సంఘ పురుషోత్తం, పిట్ట వీరస్వామి పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపన పూజలు



నల్లబెల్లి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు



సంగెం: ఎల్గూర్‌రంగంపేట శివాలయంలో పూజల్లో పాల్గొన్న స్థానికులు

నల్లబెల్లి : మండలంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా రెండోరోజు బుధవారం చండీ, రుద్ర మహా యాగములు ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ ఊడుగుల సునీత, వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పురాం భద్రినాథ్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆర్యవైశ్య సంఘం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేట చెరువు సమీపంలో శివాలయ పునర్నిర్మాణ యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు రహదారి దిగ్బంధం..

25వ తేదీ గురువారం విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం, నవగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ, సుబ్రహ్మణ్యస్వామి పూజ, పూర్ణాహుతి జరిగిన అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తారని ఉత్సవ కమిటీ తెలిపారు. ఇందుకోసం గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎల్గూర్ రంగంపేట గ్రామంలో రహదారి దిగ్బంధం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. దీనికి అధికారులు, ఇతర గ్రామాల ప్రజలు సహకరించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శివాలయ పునర్నిర్మాణానికి రూ.20వేలు..



సంగెం: విరాళం అందిస్తున్న విజయచందర్‌రెడ్డి

సంగెం మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో గల శివాలయం పునర్నిర్మాణానికి బుధవారం బీజేపీ పరకాల ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి రూ.20 వేల విరాళం అందజేశారు. అనంతరం శివాలయ ఆవరణలో జరుగుతున్న ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ బానోత్ పద్మశ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, మొలుగురి శ్రీనివాస్, బెజ్జంకి శేషాద్రి, రహమతుల్లా, రంగరాజు కృష్ణ, బోనాల కొమురయ్య, ముకుందం, సతీష్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం



వర్ధన్నపేట: విరాళం అందజేస్తున్న అరూరి రమేష్

వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లిలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే అరూరి రమేష్ రూ.50 వేలు విరాళం అందించారు. విరాళంతో పాటు ఆలయ ఆవరణలో బోరు మోటారు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, ముదిరాజ్ కుల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పుష్కర బ్రహ్మోత్సవాలు



ఖానాపురం: కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

ఖానాపురం : మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో పుష్కర బ్రహ్మోత్సవాలు మూడో రోజు కొనసాగాయి. పూజారుల వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలను చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని తలంబ్రాలతో పాటు పట్టువస్త్రాలను స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, గోనుగుంట్ల పెద్దారావు దంపతులు, వేజేళ్ల కిషన్‌రావు,సర్పంచ్ శాఖమూరి చిరంజీవి దంపతులు, మాజీ జెడ్పీటీసీ ఎడ్ల జగన్ మోహన్‌రెడ్డి దంపతులు, ఆర్‌బీఎస్ కన్వీనర్ వెంకట్ రెడ్డితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



చెన్నారావుపేట: క్షీరాభిషేకం చేస్తున్న కార్యదర్శులు



ఖానాపురంలో..

చెన్నారావుపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియ చేపట్టినందుకు కృతజ్ఞతగా జేపీఎస్‌లు బుధవారం సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీధర్‌రాజు, ఏపీఓ అరుణ, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు షకీల్, సత్యనారాయణ, శ్రీనివాస్, మమత, భరత్, వీరన్న, నిట్టు, రాజుకుమార్, మాలతి, స్వరాజ్యం ఉన్నారు.

క్షీరాభిషేకం

ఖానాపురం : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేయడంతో జేపీఎస్‌ల ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జేపీఎస్‌లు యుగేందర్, బాలు, అబేదలు మాట్లాడుతూ జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించడానికి సీఎం కేసీఆర్ ఆదేశించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుమణవాణి, జేపీఎస్‌లు హుస్సేన్, రాంబాబు, వరుణ్, ఉష, దివ్య, సుప్రజ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథం అందించాలి



రెవెన్యూ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీఎస్పీ నాయకులు

రాయపర్తి : భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతీ పౌరుడికి అందించాలని ధర్మసమాజ్ పార్టీ(డీఎస్పీ) మండల అధ్యక్షుడు గారె వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై భారత రాజ్యాంగ గ్రంథాన్ని పౌరులకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని నడిపిస్తున్న భారత రాజ్యాంగం పట్ల నూటికి తొంబైశాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమవుతుందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు, అవకాశాల్లో, అంతస్తులో ముందడుగు వేసి ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికి అవగాహన అవసరమన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రం అందించినా స్పందించకనే ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు అశోక్, మల్లేష్, ప్రసాద్, ప్రవీణ్, శ్రీనివాస్, రాకేష్, ప్రశాంత్, ఎల్లయ్య, సాయిజీవన్, శివమణి, విష్ణువర్ధన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ మేరు సంఘం కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జ్ హరిప్రసాద్

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణ మేరు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ పెండ్యాల హరిప్రసాద్, కో కన్వీనర్ దోమకొండ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలోని మేరు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా కీర్తి సారంగపాణి, ప్రధాన కార్యదర్శిగా పాడిశెట్టి రవీందర్, కోశాధికారిగా కీర్తి లలితాదేవి, ఉపాధ్యక్షులుగా దీకొండ రజిత, పాడిశెట్టి మానస, కీర్తి లక్ష్మణ్, సోముల శ్రీనివాస్, రాపర్తి రంజిత్, కార్యదర్శులుగా సంఘ మంజుల, సోమ యాకాంబ్రం, పాడిశెట్టి గిరి, కీర్తి వెంకటేశ్వర్లు, సోమ చంద్రయ్య, నిర్వాహక కార్యదర్శులుగా సోముల గౌరవ్, గూడూరు లక్ష్మినారాయణ, దీకొండ రవి, సోమ ఎలేందర్, దోమ కొండ గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మేరు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గాను రూ. 20 లక్షలు అందించాలని కోరారు. బీసీ-డి నుంచి బీసీ -ఎకు మార్చాలని, ఉచిత విద్యుత్‌తో పాటు రూ. 5లక్షలు రుణాలు అందించాలని కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

నర్సంపేట : నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 74మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. అలాగే మహిళ సాధికారత కోసం కృషి చేస్తూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ లాంటి ఎన్నో పథకాలను తీసుకువచ్చారన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అన్ని ఉద్యోగాలకు కల్పించారని తెలిపారు. నగదును వృథా చేయకుండా పెళ్లి కోసం చేసే అప్పును తీర్చడానికి ఉపయోగించుకునేలా జాగ్రత్తపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి స్వర్ణకు సన్మానం



వర్ధన్నపేట : వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియామకమైన ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావును బుధవారం ఆమె నివాసంలో వర్ధన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షుడు పుల్ల సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య పాల్గొన్నారు.

తనిఖీ

శాయంపేట : దుకాణదారులు నాసిరకం విత్తనాలను రైతులకు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఎస్సై వీరభద్రరావు హెచ్చరించారు. పరకాల ఫర్టిలైజర్ షాపుల తనిఖీలో భాగంగా కాలం చెల్లిన విత్తనాలు లభ్యమవడంతో బుధవారం శాయంపేట మండల కేంద్రంలోని విత్తన, ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేపట్టారు. విత్తన ప్యాకెట్లను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు.

టాటా ట్రాలీ బోల్తా.. యువకులకు గాయాలు



వాహనంలో ఆస్పత్రికి తరలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి : మండలంలోని ఊకల్ శివారులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో క్యాటరింగ్ చేసేందుకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన 13మంది యువకులు టాటాట్రాలీ వాహనంలో క్యాటరింగ్ చేసేందుకు బుధవారం వస్తున్నారు. ఈ క్రమంలో టాటాట్రాలీ అదుపుతప్పి బోల్తాపడడంతో నలుగురికి తీవ్ర గాయాలు కాగా మిగతావారికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్షతగాత్రులను తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వారి వెంట వెళ్లి మెరుగైన చికిత్స అందించాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. వారికి అయ్యే ఖర్చులను భరిస్తానని సిబ్బందికి తెలిపారు. స్వల్పగాయాలైన వారిని ఇళ్లకు పంపించారు.

కార్గో సేవలను వినియోగించుకోవాలి



గిర్నిబావిలో కార్గో పార్సిల్ సర్వీస్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న వేణుగోపాల్

దుగ్గొండి : టీఎస్ ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు వినియోగించుకోవాలని లాజిస్టిక్స్ మేనేజర్ వేణుగోపాల్ అన్నారు. ఈ మేరకు మండలంలోని గిర్నిబావిలో కార్గో పార్సిల్ సర్వీస్ పాయింట్‌ను ఆర్‌ఎంఈ శ్రావణ్, డీఎంఈ నరేందర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ కొరియర్ సర్వీస్‌లకు దీటుగా పార్సిల్, కవర్‌లను అతి తక్కువ సమయంలో వేగంగా చేరవేయబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లాజిస్టిక్స్ పాయింట్ నిర్వాహకుడు జి.రమణను అభినందించారు.

పట్టాల పంపిణీ నిర్ణయం హర్షణీయం

నర్సంపేట : తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని మంగళవారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలో మండల, డివిజన్, జిల్లా స్థాయిలో పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులను భాగస్వాములను చేస్తూ మధ్య దళారులు, పైరవీ కారుల ప్రమేయం లేకుండా చూడాలన్నారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర ఇంటింటి సర్వే చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధీనంలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకొని నిజమైన పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేయాలని కోరారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక




పర్వతగిరి: రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఆర్‌డీఎఫ్ విద్యార్థులు

పర్వతగిరి: సీఎం కప్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ తెలిపారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. కాజీపేటలో సీఎం కప్ ఆర్చరీ టోర్నమెంట్ నిర్వహించగా.. ఆర్‌డీఎఫ్ అకాడమీ నుంచి బాలుర విభాగంలో బి.గంగరాజు, ఎ.వెంకటేష్, బాలికల విభాగంలో ఎం.స్ఫూర్తి ఎంపికైనట్లు తెలిపారు. క్రీడాకారులు ఈనెల 28నుంచి 31వ తేదీ వరకు గచ్చిబౌలిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఆర్చరీ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆర్చరీ కోచ్ గుగులోత్ చందులాల్, జయదాస్, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఏఓ ఏకాంబ్రం, రమేశ్, భిక్షపతి, మూర్తి, మధుకర్, మహిపాల్, శ్రీలత విద్యార్థులను అభినందించారు.


రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు..

ఖానాపురం: రాగంపేట గ్రామానికి చెందిన దంపతులు కన్నె మహేశ్వరి, నరేశ్ స్విమ్మింగ్ విభాగంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ మహిళా విభాగంలో మహేశ్వరి మొదటి స్థానంలో నిలవగా.. 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పురుషుల విభాగంలో జిల్లా మొదటి స్థానంలో నరేశ్ నిలిచారు. ఇరువురిని మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.


మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ



రికార్డులను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు



ఖానాపురం: గోదామును పరిశీలిస్తున్న ఎంపీపీ

నల్లబెల్లి : నల్లబెల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌తో కలిసి ఎంపీపీ ఊడుగుల సునీత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం మొక్కజొన్నకు రూ.1962 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిండ్ల మోహన్ రెడ్డి, ఎంపీటీసీ జన్ను జయరావు, డైరెక్టర్లు బత్తిని మహేష్, కొనుకటి వీరమల్లు, చెన్నమల నర్సయ్య, ముత్యాల సాంబయ్య, భూక్యా దేవ్‌సింగ్, శ్రీపతి కొమురయ్య, మంద రాజిరెడ్డి, సీఈఓ నాగెల్లి మొగిలి తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

చెన్నారావుపేట : మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవినీతి అక్రమాలకు పాల్పడొద్దని సూచించారు. తేమ, తరుగు పేరుతో కటింగ్‌లు చేయొద్దన్నారు. అనంతరం సెంటర్ నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఫణి, సీఈఓ చిట్టి రవి, సలీం ఉన్నారు.

ధాన్యం దిగుమతికి గోదాం ఏర్పాటు

ఖానాపురం : ధాన్యం దిగుమతుల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నందున మిల్లు కోసం ప్రత్యేకంగా గోదాంను ఏర్పాటు చేయించినట్లు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు తెలిపారు. ఈ మేరకు బుధరావుపేట శివారులోని గోదాంను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లారీల కొరత కారణంగా ధాన్యం తరలింపుల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. దీంతో కాంటాలు వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంటున్నాయనే విషయాన్ని ఎమ్మెల్యే పెద్ది దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఖానాపురంలోని శ్రీనివాస రైస్ మిల్ కోసం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీకి సంబంధించిన గోదామును ఇప్పించామని, రైతుల ధాన్యాన్ని గోదాములో దిగుమతి చేయించి రైతులకు సమస్యలు లేకుండా చూస్తామన్నారు. రైతులు సొంత వాహనాలు సమకూర్చుకోని ధాన్యాన్ని తరలించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సొసైటీ సిబ్బంది మేరుగు రాజు, బిక్కి మురళి, కొండ్లె మధు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించాలి



నల్లబెల్లి : పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని నల్లబెల్లి, రుద్రగూడెం సెక్టార్స్ సూపర్‌వైజర్స్ కొత్తపల్లి ఝాన్సీ, వలబోజు శ్యామలదేవి అన్నారు. మండలంలోని లెంకాలపల్లి శివారు గొల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం మేరీలైఫ్ మేరా స్వచ్ఛ షేహర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్ ఆకుల సునీత, ఆయాలు గాదం రాజమ్మ, కొత్తపల్లి రజిని, నాయకులు మేకల సాంబయ్య, మామిండ్ల చిన్నఐలయ్య, ఆకుల సాంబరావు, మామిండ్ల ఒదేలు తదితరులు పాల్గొన్నారు.